బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక

చిక్కడపల్లి : కనకాల కట్టమైసమ్మ బోనాల ఉత్సవాల్లో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



గోల్నాక శాంతినగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు

బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రాంగనగర్‌లోని తన నివాసంలో నిర్వహించిన బోనాల వేడుకలకు వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కౌషిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, దత్తాత్రేయ కుటుంబ సభ్యులు జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

- చిక్కడపల్లి

కార్వాన్ దర్బార్ మైసమ్మను దర్శించుకున్న కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను సన్మానించిన చైర్మన్ అమర్‌సింగ్

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సన్మానించిన ఆలయ కమిటీ చైర్మన్ అమర్ సింగ్, ప్రతినిధులు.

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న సౌత్‌వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్‌ను సన్మానించిన ఆలయ కమిటీ ప్రతినిధులు

ఆషాఢ బోనాల ఉత్సవాలలో కార్వాన్ దర్బార్ మైసమ్మకు బోనం సమర్పించేందుకు వస్తున్న మహిళలు

కార్వాన్‌లోని బోనాల ఉత్సవాల్లో భూలోక మాత ఆలయంలో పూజల్లో పాల్గొన్న సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అడిషనల్ కమిషనర్, పూర్వ టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ బండారు రవీందర్ దంపతులతో ప్రతినిధులు ఈశ్వర్ జోషి, విజయ్

- కార్వాన్



ముషీరాబాద్ : రాంనగర్ పోచమ్మ దేవాలయం అమ్మవారికి బోనం సమర్పిస్తున్న భక్తులు

కార్వాన్ దర్బార్ మైసమ్మ దర్శనానికి తరలివచ్చిన భక్తులు ప్రత్యేక అలంకరణలో దర్బార్ మైసమ్మ (ఇన్‌సెట్‌లో..)

అంబారీపై .. ఘటం ఊరేగింపు

కార్వాన్, జూలై 28 : ప్రతి ఏడాది ఆషాఢంలో నిర్వహించే బోనాల ఉత్సవాలను ఆదివారం నిర్వహించారు. కార్వాన్ సబ్జీమండీలోని మహంకాళి, శ్రీనల్లపోచమ్మ ఉమ్మడి ఆలయాల్లో బోనాల సందర్భంగా మహంకాళి ఆలయం నుండి నల్లపోచమ్మ ఆలయం వరకు అమ్మవారి ప్రతిమను ఏనుగు అంబారీపై ఊరేగించారు. ఈ ఏడాదితో 102 వసంతాలు పూర్తి చేసుకున్న సబ్జీ మండీ బోనాల సందర్భంగా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు ప్యాట నందకిశోర్, ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేశ్‌తో పాటు ప్రతినిధులు కట్టా నర్సింగ్‌రావు, కట్టా శ్రీనివాస్, శ్యాసుందర్, విజయ్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

దర్బార్ మైసమ్మకు పట్టువస్త్రాలు తీసుకువస్తున్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి

బోనమెత్తిన పాతనగరం

పట్టువస్త్రాలు అందించిన మంత్రులు

చార్మినార్, జూలై 28 : పాతనగరంలో లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారి ఆలయం, చార్మినార్ భాగ్యలక్ష్మీదేవాలయం, హరిబౌలి అక్కన్న మాదన్న దేవాలయం, గౌలిపుర భరత్ మాత అమ్మవారి ఆలయ, మీర్‌అలం మండిలోని శ్రీ మహంకాళేశ్వర ఆలయంతోపాటు ఉప్పుగూడ మహంకాళి ఆలయంలోనూ అమ్మవారికి అన్నప్రసాదాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు.

భారీ బందోబస్తు .. పాతనగర బోనాల సందర్భంగా పోలీస్‌లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

చిక్కడపల్లి : అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎం.ఎన్. శ్రీనివాస్‌రావు

గాంధీనగర్ డివిజన్‌లోని వరాల పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ - చిక్కడపల్లి

అంబర్‌పేట మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి

రాంనగర్‌లో ఆలయ ముఖ ద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

నల్లపోచమ్మ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, నిర్వాహకులు

నింబోలిఅడ్డా మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ ఉమ



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న కాచిగూడ బీఆర్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ శిలిషాయాదవ్, ఓం ప్రకాశ్‌యాదవ్



గుడిమల్కాపూర్‌లో బోనాల వేడుకలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు గున్నాల రంగారెడ్డి

నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ మందులగూడ బంగారు మైసమ్మ ఆలయంలో బోనాల పండుగలో పాల్గొన్న ఆసిఫ్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చెన్నబత్తి లక్ష్మీనారాయణ

గోల్కొండలో ఘనంగా ఏడో బోనం

మెహిదీపట్నం: ఆషాఢ బోనాలలో భాగంగా గోల్కొండ జగదాంబిక మహంకాళి ఆలయంలో ఆదివారం ఏడో బోనం పూజలు ఘనంగా జరిగాయి. నగరంలో అంతటా బోనాలు ఉన్నా గోల్కొండకు ఆదివారం భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని బోనాలను సమర్పించుకున్నారు. గోల్కొండ అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో గోల్కొండ కిటకిటలాడింది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా బోనాల కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్, ఈవో శ్రీనివాస్ రాజులు ఏర్పాట్లు చేపట్టారు. దక్షిణ,పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ ఆధ్వర్యంలో గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ సైదులు బందోబస్తును నిర్వహించారు.

కొత్తదనంతో కూడిన కవిత్వం శైలజామిత్ర సొంతం

కొత్తదనంతో కూడిన కవిత్వాన్ని శైలజామిత్ర స్పృశించి సమాజాన్ని ఆలోచింపజేశారని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి అన్నారు. రెడ్‌హిల్స్ నఫీజ్ రెసిడెన్సీలోని రమణాచారి కార్యాలయంలో జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శైలజామిత్ర రచించిన జన్మించడమే కవిత్వం కవితా సంపుటి ఆవిష్కరణ సభ ఆదివారం జరిగింది. సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన సభలో సాహితీవేత్తలు పొత్తూరి సుబ్బారావు, సుధామ, సి.ఎస్. రాంబాబు, పెద్దూరి వెంకటదాసు, వంశీ రామరాజు, జీవీఆర్ సంస్థ చైర్మన్ గుదిబండ వెంకటరెడ్డి పాల్గొని శైలజామిత్ర రచనాశైలిని విశ్లేషించారు.

- తెలుగు యూనివర్సిటీ

నృత్య గురువులకు సత్కారం

విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి, తెలంగాణ బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆదర్శనగర్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నృత్య గురువు డాక్టర్ ఆర్. ప్రసన్న రాణి, పద్మజను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు విజయమాధవి సన్మానించారు.

- తెలుగు యూనివర్సిటీ

జై జవాన్.. జై.. కిసాన్.. జై కళాకార్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తు హాల్‌లో బోనాలు, గురుపౌర్ణమిని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన కళాకారులు, నృత్య గురువులకు అవార్డులను పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దామోదర్ గుప్త, హాస్యనటులు సునామి

సుధాకర్, గురువులు వేదాంతం రాధేశ్యామ్, పసుమర్తి శేషుబాబు, నిర్వాహకులు కె.వి. రమణారావు పాల్గొని అవార్డుగ్రహీతల కృషిని కొనియాడారు.

- తెలుగు యూనివర్సిటీ

ప్లాట్‌ఫారంపై వృద్ధుడు మృతి

కాచిగూడ, జూలై 28: రైల్వేస్టేషన్‌లో వృద్ధుడు మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు(65) శివరాంపల్లి రైల్వేస్టేషన్ చివర్లో కొన్నిరోజులుగా అనారోగ్యంగా ఉంటూ శనివారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి ఒంటిపై గోధుమ రంగు చొక్క, కాకి రంగు ట్రాక్ ప్యాంట్, ఎత్తు 5.4 ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును కాచిగూడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు .

ఫ్లెక్సీలను చింపిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

బోనాలను పురస్కరించుకుని కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ శిరీషా ఓం ప్రకాశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలను శనివారం ఏర్పాటు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు కాచిగూడ పోలీస్‌స్టేషన్, నింబోలిఅడ్డా పాత ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపివేసినట్లు బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఓంప్రకాశ్ యాదవ్ ఆరోపించారు. ఫ్లెక్సీలను చింపిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదివారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిట్లు ఆయన తెలిపారు.

బుజిలి మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు

లంగర్‌హౌస్ మార్కెట్‌లో కొలువైన బుజిలి మహంకాళి అమ్మవారికి గోల్కొండ జగదాంబిక ఆలయ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టువస్త్రాలను అందించారు. ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కాంత అరవింద్ మహేశ్ కుమార్, బుజిలి మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షులు బి.పరమేశ్‌కు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఠాకూర్ జీవన్ సింగ్, కాంత నర్సింగ్ రావు, మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

గౌలిగూడలోని అమ్మవారి ఆలయంలో పూజల్లో పాల్గొన్న నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్ రాకేశ్‌జైస్వాల్, మాజీ కార్పొరేటర్ మమతా సంతోషిగుప్తా - అబిడ్స్ / సుల్తాన్ బజార్

గౌలిగూడలోని మహంకాళి ఆలయంలో బోనం సమర్పించిన మాజీమంత్రి ముఖేశ్‌గౌడ్ కుటుంబ సభ్యులు... బోనమెత్తిన చిన్నారి – అబిడ్స్

30న దాశరథి, సినారె సాఫల్య పురస్కారాల ప్రదానం

రవీంద్రభారతి, జూలై 28 : తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ, సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఫౌండేషన్, ఆర్.ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30న దాశరథి, సినారె జయంతి వేడుకలను పురస్కరించుకొని సినారె ఆత్మీయ, దాశరథి సాహిత్య, సినారె జీవిత సాఫల్యపురస్కారాల కార్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించనున్నట్లు సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావు, శృతిలయ చైర్మన్ భీంరెడ్డి, శృతిలయ ప్రధాన కార్యదర్శి ఆమని తెలిపారు. కార్యక్రమ బ్రోచర్‌ను బండారు సుబ్బారావు, ఆమని, బోగరాజు ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగులేటి, పొన్నం విచ్చేసి ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, సాహితీవేత్త నాళేశ్వరం శంకరం, డా. గంగాధరశాస్త్రీలకు పురస్కారాలను బహూకరించనున్నట్లు పేర్కొన్నారు.

కూచిపూడి రంగ ప్రవేశం

నాట్యగురువులు పద్మభూషణ్ రాజారాధారెడ్డి, కౌసల్యారెడ్డి, యామినిరెడ్డి శిష్యురాలు కుమారి గెంటల మీనాక్షి కూచిపూడి రంగ ప్రవేశం ఆదివారం రవీంద్రభారతిలోని మెయిన్ హాల్ వైభంగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆంధ్రప్రదేశ్ స్పెషల్ చీఫ్ సెక్రటరి (రి) జేఎస్వీ ప్రసాద్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ విచ్చేశారు.

నాట్య గురువు, పూర్వ తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ దీపికారెడ్డి శిష్యురాలు చేతన బుద్విరాజు కూచిపూడి రంగ ప్రవేశం రవీంద్ర భారతిలోని మెయిన్‌హాల్‌లో వైభవంగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, నాట్యగురువు దీపికా రెడ్డి విచ్చేశారు.

- రవీంద్రభారతి

రెడ్‌హిల్స్ ఏడుగుళ్ల పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి ఆనంద్‌కుమార్‌గౌడ్

బతుకమ్మకుంట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి

మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు

బోనంతో వెళ్తున్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్



అంబర్‌పేట : అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్‌ను సన్మానించిన దర్బార్ మైసమ్మ టెంపుల్ చైర్మన్ అమర్ సింగ్

గౌతమి నంది, మయూర పురస్కారాల ప్రదానోత్సవంలో భాగంగా త్యాగరాయ గానసభలో నిర్వహించిన కార్యక్రమంలో కళాకారులకు పురస్కారాలను ప్రదానం చేస్తున్న అతిథులు – చిక్కడపల్లి